ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 29.06.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అన్నారు. కాగా, నెరవేర్చని మేనిఫెస్టో హామీల విషయంలో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు.
2. ప్రతిష్టాత్మక మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా మారుస్తుందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.
3. HAM రోడ్లు తెలంగాణ మౌలిక సదుపాయాల రూపురేఖలను మారుస్తాయని రాష్ట్ర రహదారుల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.
4. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లుగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లుగా లక్ష్యంగా పెట్టుకుని ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు ఈ రోజు ప్రకటించారు.

**నితిన్ నబిన్**

కేంద్రం ప్రభుత్వం గిరిజను ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని , గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్మును భారత రాష్ట్రపతిగా నియమించడాన్ని చారిత్రాత్మక నిర్ణయంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రముఖంగా ప్రస్తావించారు. హనుమకొండలో గిరిజన సంఘ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ , మోదీ ప్రభుత్వం ఐదు గిరిజన వర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చిందని పేర్కొన్నారు.

**<u>బైట్</u>**

ఇదే సమావేశంలో పాల్గొన్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు మాట్లాడుతూ , గిరిజనులకు వారి జనాభా నిష్పత్తి ఆధారంగా 10% రిజర్వేషన్ అవసరమని పేర్కొన్నారు. కాగా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ , నెరవేర్చని మేనిఫెస్టో హామీల విషయంలో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని వరంగల్ ప్రజలకు పిలుపునిచ్చారు . కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్‌లో భారతీయ జనతా పార్టీకి స్థానికంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు లేనప్పటికీ , నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతం మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు

17,000 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, ఈ చారిత్రాత్మక నగరం అభివృద్ధికి తన నిబద్ధతను చాట్ ఉందని పేర్కొన్నారు.

**పీటీసీ వరంగల్**

**భట్టి విక్రమార్క**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కొద్దిమందికి మాత్రమే ప్రయోజనం చేకూర్చేందుకు, ఆర్థిక, సామాజిక దోపిడీ ద్వారా తెలంగాణను నాశనం చేసిందని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆరోపించారు. జమాలపురం ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ , బీఆర్ఎస్ ప్రభుత్వం సంపన్న రాష్ట్రాన్ని 28 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమంపై దృష్టి సారించిందని తెలుపుతూ, 22,500 కోట్ల రూపాయల విలువైన 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం , ఆలయ అభివృద్ధికి 2 ,216 కోట్ల రూపాయలు కేటాయించడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.

బైట్

**పీటీసీ ఖమ్మం**

**పొంగులేటి**

ప్రతిష్టాత్మక మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని , హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా మారుస్తుందని తెలంగాణ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో ఉన్నతాధికారులతో భూసేకరణ , పునరావాసంపై సమీక్ష జరిపిన మంత్రి , అభివృద్ధిని మానవత్వంతో సమతుల్యం చేయాలని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ పేదలకు హాని కలిగించకుండా కాలుష్యాన్ని అరికట్టడం , వరదలను నియంత్రించడం , ఆర్థిక, పర్యాటక కేంద్రాలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన హామీ ఇచ్చారు.

**డెస్క్**

**మంత్రి పొన్నం**

ఓటర్ల జాబితా సవరణలు సర్వసాధారణమే అయినప్పటికీ , గత ప్రభుత్వాలు, ఎన్నికల సంఘాలు అర్హులైన ఓటర్లు ఎన్నడూ తమ హక్కులను కోల్పోకుండా చూసుకున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యంగా ప్రస్తావించారు. సవరణల ముసుగులో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష ఓట్లను ఎంపికగా తొలగిస్తోందని ఆయన ఆరోపించారు.

హుస్నాబాద్‌లోని 61,000 ఓట్లతో సహా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఓట్లు ప్రస్తుతం ధృవీకరించ లేదని పేర్కొంటూ, బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని ఆయన పౌరులను కోరారు.

డెస్క్

**కోమటిరెడ్డి**

HAM రోడ్లు తెలంగాణ మౌలిక సదుపాయాల రూపురేఖలను మారుస్తాయని రాష్ట్ర రహదారులు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ , పటిష్టమైన రహదారి మౌలిక సదుపాయాలు గ్రామీణ , పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు, స్థానిక ఉపాధిని సృష్టించే పరిశ్రమలను ఆకర్షిస్తాయని వివరించారు.

డెస్క్

**శ్రీధర్ బాబు**

2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లుగా , 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లుగా లక్ష్యంగా పెట్టుకుని ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను తెలంగాణ ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుది ళ్ల శ్రీధర్ బాబు ఈ రోజు ప్రకటించారు. పరిపాలనలో , మహిళా నేతృత్వంలోని స్వయం సహాయక బృందాలతో సహ క్షేత్రస్థాయి పరిశ్రమలలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేర్చడం ద్వారా స్థూల జాతీయ ఉత్పత్తికి రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. విధానాల కొనసాగింపులో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ప్రముఖంగా ప్రస్తావన చేస్తూ , రియల్-టైమ్ ట్రాకింగ్‌తో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కి మార్పిడి జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు.

డెస్క్

**వీబీజీ రామ్‌జీ**

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన ఢిల్లీలో VBGరామ్జీ చట్టం అమలుపై ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం సందర్భంగా , మంత్రి సీతక్క ఈ చట్టంపై తెలంగాణకు ఉన్న నిర్దిష్ట అభ్యంతరాలను వ్యక్తం చేశారు.

డెస్క్

**మహేష్ కుమార్ గౌడ్**

నిజామాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహించిన 40వ ఒలింపిక్ డే రన్-2026కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరుగును జెండా ఊపి ప్రారంభించి , పాల్గొన్నవారితో కొద్దిసేపు కలిసిన గౌడ్ , క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యకరమైన జీవనం అనే ఒలింపిక్ స్ఫూర్తిని అందరూ అలవర్చుకోవాలని కోరారు.

డెస్క్

**జూపల్లి**

ఫ్రెంచ్ కాన్సుల్ జనరల్ మేర్ లామీ డిప్యూటీ కాన్సుల్ పాస్కల్ లోరియో పర్యాటక , సంస్కృతి వారసత్వ రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై చర్చించడానికి సచివాలయంలో తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిశారు. ఫ్రాన్స్‌లో తెలంగాణ ఘనమైన వారసత్వాన్ని ప్రోత్సహించడానికి ఫ్రెంచ్

సహకారాన్ని మంత్రి వారిని కోరడంతో పాటు , సాంస్కృతిక మార్పిడిని మరింత బలోపేతం చేయడానికి ఒక ఉమ్మడి బృందాన్ని ప్రతిపాదించారు.

**డెస్క్**

**రైతు ఆశీర్వాద సభ**

వర్షాల కారణంగా మధిరలో రద్దయిన రైతు ఆశీర్వాద సభను రేపు సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అధికారులు వెంటనే దీనికి ఏర్పాట్లు చేయాలని సూచించగా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల రైతులు తమ తమ రైతు వేదికల నుంచి ఇందులో పాల్గొంటారు.

డెస్క్

**GMR ఏరోస్పేస్**

హైదరాబాద్‌లోని GMR ఏరోస్పేస్ & ఇండస్ట్రియల్ పార్క్‌లో ఫిరాన్ టెక్నాలజీ గ్రూప్ కార్పొరేషన్ మొట్టమొదటి భారతీయ తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు GMR హైదరాబాద్ ఏవియేషన్ SEZ లిమిటెడ్ ప్రకటించింది. కెనడా, అమెరికా చైనా తర్వాత FTG తన నాల్గవ గ్లోబల్ హబ్‌గా విస్తరిస్తున్న కారణంగా అత్యంత కచ్చితమైన ఏరోస్పేస్

ఎలక్ట్రానిక్స్‌లో భారత్ కు పెరుగుతున్న ప్రాముఖ్యతను తెలియ చెబుతోంది.

డెస్క్

**ASFI ధర్నా**

కార్పొరేట్ యాజమాన్యంలోని అవినీతిని అరికట్టడానికి ఇంజనీరింగ్ బి-కేటగిరీ సీట్లకు ఆన్‌లైన్ కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, సోమవారం హైదరాబాద్‌లోని మసబ్ ట్యాంక్‌లో  ఉన్నత విద్యా మండలి కార్యాలయం బయట ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు నిరసన చేపట్టారు. దీంతో నిరసనలో పాల్గొన్న పలువురు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు

**డెస్క్**

**ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**

ఆర్మూర్‌లో ఇటీవల చోటుచేసుకున్న  ఘటనలపై తక్షణమే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి, విచారణ జరిపించాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు.  ఆర్మూర్‌లో హిందువుల ఐక్యతా ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయనను.. పోలీసులు భిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద అడ్డుకుని, కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా క్యాంపు ఆఫీస్‌లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..

తన సొంత నియోజకవర్గానికి తనను వెళ్ళనీయకుండా పోలీసులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.

PTC కామారెడ్డి

**కామారెడ్డి కలెక్టర్**

ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ మేరకు ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి 101 దరఖాస్తులు వచ్చాయని వివరించారు.

PTC కామారెడ్డి

**కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ఈరోజు పరిశీలించారు. బీఎల్‌వోలు ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని ,
దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తిస్థాయి

పారదర్శకతతో పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని అధికారులను ఆదేశించారు.

పీటీసీ - భద్రాద్రి కొత్తగూడెం